క్లుప్తంగా

గ్రంథ ప్రదర్శన

మక్తల్: పట్టణంలోని బస్‌స్టాండ్ వద్ద ఇందూ జ్ఞాన వేదిక మక్తల్ కమిటీ ఆధ్వర్యంలో గ్రంథ ప్రదర్శన, త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. అధ్యక్షుడు ఈశ్వరయ్య, కృష్ణయ్య, గోపాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జాతర పోస్టర్ విడుదల

మక్తల్: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించనున్న అంబేడ్కర్ జాతర పోస్టర్లను ఆదివారం విడుదల చేశారు. అంబేడ్కర్ సంఘం నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక సంఖ్యలో హాజరై జాతర నేపథ్యంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరారు. రాజు, బాలు, రంజిత్, అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్‌కు అవార్డు

మక్తల్: హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో మక్తల్ లయన్స్ క్లబ్‌ను వరించిన మిల్‌స్టోన్ అవార్డును అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి అందుకున్నారు. మల్టిపుల్ డి స్ట్రిక్ చైర్మన్ లయన్ విద్యాసాగర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు వెంకటేశ్వరరావు, నాగరాజు, అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ మార్చ్ విజయవంతం చేయండి

మక్తల్: పాలమూర్ జిల్లా కేంద్రంలో 25న జరిగే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు కోరారు. పట్టణంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్నిస్వామి ఆధ్వర్యంలో మార్చ్‌కు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. నిరుద్యోగులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నర్సింహరెడ్డి పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : బీజేపీ ఆధ్వర్యంలో ఈనెల 25న పాలమూర్‌లో నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌తో ప్రభుత్వానికి నిరుద్యోగుల సత్తా తెలియజేయాలని పట్టణ అధ్యక్షుడు రఘురామయ్య గౌడ్ ఒక ప్రకటనలో ఆదివారం కోరారు. నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రభుత్వానికి చెమటలు పట్టించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని పరీక్షల ప్రశ్న పత్రాలు లీక్ చేసి నిరుదోగ్యులను మోసం చేసిందన్నారు. లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

దామరగిద్ద : పాలమూర్‌లో ఈ నెల 25న చేపట్టనున్న నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రతంగ్‌పాండు రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ వర్ధన్ నర్సిములు, సత్యనారాయణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

మక్తల్: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి పెళ్లి రోజు సందర్భంగా ఆదివారం పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ భక్తులకు అన్నదానం చేశారు. పట్టణ అధ్యక్షుడు రవికుమార్, కట్ట సురేష్, గోవర్ధన్, నాగేందర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఊట్కూరు: గ్రామ శివారులోని మూకి బసవన్న ఆలయంలో ఆదివారం అక్షయ తృతీయ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుస్వామి, బోగిని అమ్మన్న, తమ్మిరెడ్డి, వడ్ల మూనప్ప, లక్ష్మారెడ్డి, కరుణాకర్, పి నారాయణ పాల్గొన్నారు.

పాత విధానం అమలు చేయాలి

మరికల్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తపస్ మండల అధ్యక్షులు సికిందర్, సురేష్ అన్నారు. ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడారు. పాత పెన్షన్ అమలు చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు. ఇటీవల ఢిల్లీ, రాజస్థాన్, పంజాబ్ తదితరచోట్ల పాత విధానాన్ని అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

నారాయణపేట టౌన్ : పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని, అదేవిధంగా వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రజలందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని జిల్లా కార్యదర్శి బి.రాము కోరారు.

ఊట్కూరు: కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడదామని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు కృష్ణ కోరారు. ఆదివారం బిజ్వార్‌లో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మక్తల్ డివిజన్ కార్యదర్శి సలీం, అడ్వకేట్ కాలేశ్వర్, గోవర్ధన్ రెడ్డి, గోవిందు పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం

మక్తల్: మండలంలోని రుద్రసముద్రంలో అంబలి కేంద్రం శ్రీదత్తగురు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ప్రారంభించారు. అయిదేళ్లుగా కార్యక్రమం చేపడుతున్నామని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. రామలింగం, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా బసవేశ్వర జయంతి


దామరగిద్దలో..


బసవేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న ఎస్పీ వెంకటేశ్వర్లు


మక్తల్‌లో..


ధన్వాడలో..


కొత్తపల్లిలో..

సాక్షి నెట్‌వర్క్ : జిల్లా కేంద్రంలో మహాత్మ బసవ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధాన అర్చకులు బుస్సయ్యస్వామి, ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు, సీఐ రవిబాబు, రాంలాల్ , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాలింగం, జయప్రకాష్, బస్సప్ప, జగదీష్, రాజేష్, రవి, వినోద్, మల్లికార్జున్, మంజునాథ్‌స్వామి, బసదయ్యస్వామి, విశ్వనాథ్, అప్పి, మణి, నిఖిల్ పాల్గొన్నారు. అదేవిధంగా వీరశైవ లింగాయత్ – లింగబలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడులకు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, మార్కెట్ చైర్ పర్సన్ జ్యోతి, కౌన్సిలర్ సరిత హాజరయ్యారు.

➡ సమాజంలో కొందరు కులం, మతం, వర్గం అంటూ వివక్షత కొనసాగిస్తున్నారని, ప్రాచీన కాలంలోనే కుల రహిత సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన మహనీయుడు బసవేశ్వరుడని ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి అన్నారు. కోస్గిలో బసవేశ్వరుడి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యాకల శిరీష, జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్, వీరశైవ సమాజం నాయకులతో పాటుపాల్గొన్నారు.

➡ మక్తల్ పట్టణంలోని వీరశైవ లింగాయత్ పరిషత్ ఆధ్వర్యంలో దండు సమీపంలో బసవేశ్వర జయంతి ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు దొడ్డప్ప, పూజారి తిప్పయ్య స్వామి, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అంబేడ్కర్ సంఘం, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు భీంరెడ్డి, కావలి వెంకటేష్, పోలప్ప, సూర్యచంద్ర, దత్తు పాల్గొన్నారు.

➡ ఊట్కూర్‌లో నిర్వహించిన ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, వీరశైవ లింగాయత్ సంఘం నాయకులు సురేశ్ లింగం, బస్వరాజ్, నాగభూషణం, బసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

➡ మరికల్‌లో వీరశైవ సంఘం ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో బసంత్, వీరన్న, రాజేష్, మల్లికార్జున్, శేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

➡ మద్దూరులో నిర్వహించిన వేడుకల్లో పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్, శ్రీశైలం, శాంత్‌కుమార్, రాచప్ప, మల్లికార్జున్, సతీష్, సిద్దిలింగం, పాల్గొన్నారు.

➡ మాగనూర్‌లో నిర్వహించిన వేరు వేరు కార్యక్రమాల్లో ఎంపీపీ శ్యామలమ్మ, నేరడగం పీఠాధిపతి సిద్ధలింగమహాస్వామి, డాక్టర్ సురేష్, శివరాజ్‌పాటిల్, గురుప్రసాద్, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ తిమ్మప్ప, సర్పంచ్ రాజు, పాల్గొన్నారు.

➡ దామరగిద్దలో అధికారులు, నాయకులు భీమయ్యగౌడ్, ఈదప్ప, శరణప్ప, శరణయ్యస్వామి, బస్వంత్‌రాజ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


ఊట్కూర్‌లో..


పేటలో పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్


కోస్గిలో వేడుకల్లో ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి


పేటలో డోలారోహణం


కృష్ణా మండలంలో..


మద్దూరులో..

ఐనాపూర్‌లో ఘనంగా రథోత్సవం

కృష్ణా: మండలంలోని ఐనాపూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం బసవేశ్వర జయంతి సందర్భంగా రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రథానికి క్షీరలింగమహాస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో అర్చకుడు మంజునాథస్వామి అధ్వర్యంలో రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, మహా మంగళహారతి నిర్వహించారు. అదేవిధంగా గుర్జాల్ గ్రామంలో ఉదయం అగ్నిగుండం, సాయంత్రం ప్రభోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ

ఊట్కూరు: మండలంలోని పెద్దపొర్లలో ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆదివారం సర్పంచ్ రవికుమార్ భూమిపూజ చేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువకులు సమాజసేవలో ముందుండాలని కోరారు. ఎంపీటీసీ శివప్ప, యువకులు నరేష్, కుర్వ మల్లప్ప, రాజు, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

25న మాగనూర్‌లో ప్రజావాణి

మాగనూర్: మాగనూర్, కృష్ణ మండలాల్లో ఈ నెల 25న పర్యటించనున్న నేపథ్యంలో అక్కడే ప్రజావాణీ ఫిర్యాదులు స్వీకరించనున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రెండు మండలాల్లోని అభివృద్ధి పనులను పరిశీలించనున్నారు.

వేసవి సెలవుల్లో అప్రమత్తంగా ఉండాలి



నారాయణపేట రూరల్ : వేసవి సెలవుల్లో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని విలేజ్ పోలీసు ఆఫీసర్లు కోరారు. ఎస్పీ ఆదేశాలతో జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల్లో ఆఫీసర్లు ఆదివారం పర్యటించారు... ఈ సందర్భంగా వేసవి సెలవుల్లో ఇంటి నుంచి వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు.

రాత్రికి రాత్రే వెలసిన గుడిసె!

ధన్వాడ: మండలంలోని కిష్టాపూర్‌లో ప్రభుత్వ భూమిలో కొందరు రాత్రికి రాత్రే గుడిసె ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు ఆదివారం ఆందోళన వ్యక్తం చేశారు. గత వారం కిష్టాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవనం నిర్మాణం కోసం స్థలాన్ని ఎంపిక చేశారని, గ్రామానికి దూరంగా ఉండడంతో అనువుగా లేదని పల్లె ప్రకృతి వనం పక్కన్న 142 సర్వే నంబర్‌లో నిర్మించాలని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలకు గ్రామానికి చెందిన కొందరు వినతి పత్రం ఇచ్చారని అన్నారు. దీంతో విషయం తెలుసుకున్న మరికొందరు సదరు స్థలంలో పంచాయతీ భవనం నిర్మిస్తారని రాత్రికి రాత్రే గుడిసె ఏర్పాటు చేశారని ఆరోపించారు. విషయంపై అధికారులు స్పందిచి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మాగనూర్: ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను పోలీసులు ఆదివారం తెల్లవారుజామున పట్టుకున్నారు. స్థానిక ఎస్ఐ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మక్తల్ మండలంలోని సంగంబండ గ్రామానికి చెందిన చిన్న కోళ్ల హన్మంతు రాత్రి సమయంలో మాగనూర్ మండలం నేరడగం పెద్దవాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నాడు. ఈ క్రమంలో గస్తీ తిరుగుతున్న పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించి యాజమాని, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేందర్ తెలిపారు.

అ'పూర్వ' సమ్మేళనం

మక్తల్: మాదన్‌పల్లిలో ఆదివారం పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. సర్పంచ్ మంజుల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. పూర్వ ఉపాధ్యాయులు వంశీసుదర్శన్‌గౌడ్, శరత్‌సాగర్, రమణమ్మ, చంద్రశేఖర్, హనుమప్రసాద్, భాగ్యమ్మ, మమత, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు బెంచీలు, డెస్క్‌లు వితరణ చేశారు.

దర్గాలో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలో హజ్రత్ మాసూం అలీ దర్గా ఉర్సులో ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నూతనంగా నిర్మించిన దర్గాను మత పెద్దలతో కలసి ప్రారంభించారు. అనంతరం సీడీపీ నిధులు రూ. 10 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ భవనం ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, బీఆర్ఎస్ నాయకులు గందె చంద్రకాంత్, మహ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్ : జిల్లా కేంద్రంలోని హజ్రద్ మసూమ్ వలీ దర్గాను ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సీఐలు రవిబాబు, రాంలాల్, ఎస్ఐ సురేష్ ఉన్నారు.

రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

ధన్వాడ: ఈటల రాజేందర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని బీజేపీ ఎంపీటీసీ ఉమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఓటుకు నోటు కేసులో దొరికిన రేవంత్‌కు ఈటలను విమర్శించే స్థాయి లేదన్నారు. వ్యక్తిగత విమర్శలు తగవన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో నిరసన చేపడతామని హెచ్చరించారు.

నారాయణపేట రూరల్ : మాజీ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌నుద్దేశించి రేవంత్‌రెడ్డి ఇష్టారీతిగా మాట్లాడటం సరికాదని స్థానిక బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య అన్నారు. బీసీ నాయకులు ఎదుగుతుంటే ఓర్చుకోవడం లేదని అన్నారు. మచ్చలేని నాయకుడు ఈటల అని, ఆయనపై విమర్శలు చేసే స్థాయి రేవంత్‌కు లేదన్నారు.

క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్


చిన్నారులను అభినందిస్తున్న సర్పంచ్

మాగనూర్: చిన్నారులు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని సర్పంచ్ రాజు అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలోని శ్రీ ప్రతిభ విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో జాతీయ స్కిప్పింగ్ డే సందర్భంగా టగ్గాఫ్ వార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత పీఈటీ బి. గోపాలం, హెచ్ఎం మహేశ్వరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఈటల దిష్టిబొమ్మ దహనం

మరికల్: ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం మరికల్‌లో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు వీరన్న, కృష్ణయ్య, రామకృష్ణ, హరీష్, ఆంజిరెడ్డి, సత్యన్న, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష

మక్తల్: మండలంలో 5 వ తరగతిలో గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు. మొత్తం 665 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఆర్‌సీఓ నాగార్జున్‌రావు పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలో ఆదివారం గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. 443 మంది విద్యార్థులు హాజరు అయినట్లు ప్రిన్సిపాల్ అనురాధ తెలిపారు.

మాజీ ఎమ్మెల్యేకు పరామర్శ

నర్వ: మక్తల్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డిని ఆయన స్వగృహం పర్కాపురంలో ఆదివారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పరమర్శించారు. కొంతకాలంగా దయాకర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్నారు. ఈ మేరకు ఆదివారం ఆయనను స్వగృహానికి తీసుకొని రావడంతో ఎమ్మెల్యేతో పాటు వివిధ పార్టీల నాయకులు, అభిమానులు తదితరులు ఆయను పరామర్శించేందుకు తరలి వెళ్లారు.

నారాయణపేట టౌన్ : పేట నుంచి దయాకర్‌రెడ్డిని పరామర్శించడానికి టీడీపీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ వినయ్‌మిత్ర యాదవ్, మాజీ ఫైమ్‌మెన్ కమిటీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, కార్యకర్తలు పరామర్శించడానికి తరలివెళ్లారు.

జూనియర్ కళాశాల ఏర్పాటు చేయండి

నర్వ: మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయకపోవడంతో విద్యార్థులు పదికే పరిమితమవుతున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మహేందర్ అన్నారు. ఆదివారం నర్వలో విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని 5 ఉన్నత పాఠశాలల్లో దాదాపు 400 మంది విద్యార్థులు ప్రతి ఏటా పదో తరగతి పూర్తి చేసుకుంటున్నారన్నారు. వీరిలో చాలా మంది విద్యార్థులు ఆర్థిక భారంతో పట్టణాలకు వెళ్లి చదువుకోలేక పదికి పరిమితమవుతున్నారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టిసారించి కళాశాల మంజూరుకు కృషిచేయాలన్నారు.

చెక్కుల అందజేత

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన చాకలి జంబులప్ప ప్రమాదవశాత్తు మరణించారు. దీంతో పార్టీ తరపున మంజూరైన రూ.రెండు లక్షల బీమా చెక్కును ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ఆదివారం ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయపాల్గొన్నారు.

మద్దూరు: కొత్తపల్లి, మద్దూరు మండలాల్లో లబ్ధిదారులకు ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను నాయకులు అందజేశారు. మొత్తం 45 మందికి రూ.23.145 లక్షల విలువైన చెక్కులు అందజేసినట్లు వివరించారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో చెక్కులు మంజూరు అయ్యాయని వివరించారు. చెక్కుల పంపిణీలో ఏఎంసీ కోస్గి చైర్మన్ వీరారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య పాల్గొన్నారు.

యువక మండలి ఆధ్వర్యంలో హెల్ప్‌డెస్క్

మరికల్: గురుకుల పాఠశాలో ఆదివారం జరిగిన 5వ తరగతి ప్రవేశ పరీక్షకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సకాలంలో పరీక్ష కేంద్రంకు చేర్చేందుకు యువక మండలి ఆధ్యర్వంలో హెల్ప్‌డెస్క్ కార్యక్రమం నిర్వహించారు. మరికల్ నుంచి పరీక్ష కేంద్రం కిలో మీటర్ దూరం ఉండటంతో యువక మండలి సభ్యులు హెల్ప్‌డెస్క్ సహాయం కింద ద్విచక్ర వాహనాలపై విద్యార్థులను తీసుకెళ్లారు. కార్యక్రమంలో యువక మండలి అధ్యక్షుడు రవికిరణ్, రవి, రాఘవేంద్ర, శేఖర్, నరేష్, చంటి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: పేద విద్యార్థుల చదువుకు తమవంతుగా ప్రతిఒక్కరూ సహకారం అందించాలని జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ సూచించారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశం కోసం ఆదివారం జరిగిన ప్రవేశ పరీక్షకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలి వెళ్లిన విద్యార్థులకు సంఘం తరపున వాహనాలు ఏర్పాటు చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీబీ వెంకటేష్, రవి, కస్కప్ప, బాబు, పరశురాం, మహేష్, నవీన్ తదితరులు ఉన్నారు.

సమ్మెకు దిగనున్న విద్యుత్ ఉద్యోగులు



మద్దూరు: విద్యుత్ ఉద్యోగులైన ఆర్టిజన్లు తమ సమస్యలను విద్యుత్ సంస్థ పరిష్కరించడంలేదంటూ ఈ నెల 25 నుంచి నిరవధిక సమ్మెకు దిగనున్నారు. ఈ మేరకు తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 82 సంఘం జిల్లా కార్యదర్శి వినోద్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపల్లి, మద్దూరు 33/11 సబ్‌స్టేషన్లలో సమ్మె పోస్టరును విడుదల చేశారు. తిరుపతిరెడ్డి, కృష్ణయ్య, నర్సిములు, సత్తి పాల్గొన్నారు.

కోస్గి: విద్యుత్ ఉద్యోగులైన ఆర్టిజన్‌లను న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఈ నెల 25 నుంచి సమ్మె చేపట్టనున్నారు. ఈ మేరకు ఆదివారం ఆయా మండలాల ఉద్యోగులు కలిసి సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. సంఘం నాయకులు శ్రీనివాస్, సంజీవ, మల్కయ్య, వెంకట్రాములు, బాల్‌రాజ్, తిరుపతిరెడ్డి, భీములు, రఘు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన నాయకులు

ఊట్కూర్: హైదరాబాద్‌లో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ఆదివారం ఊట్కూర్ మండలం నుంచి నాయకులు భారీగా తరలివెళ్లారు. నూతనంగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయిన మచ్చ ప్రభాకర్ రావును ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ధన్వాడకి చెందిన కెంచె ఉదయ భాను, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మక్తల్ పట్టణానికి చెందిన ఆడెం సత్యనారాయణను ఎంపిక చేసి నూతన అధ్యక్షుడి చేతులమీదుగా నియామక పత్రాలను అందించారు. జన్ను ఆంజనేయులు, శోభన్ బాబు, రాము,



శ్రీనివాస్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత

మక్తల్: తెలంగాణ క్రికెట్ టీమ్‌కు ఎంపికైన ఊట్కూర్ మండలం బిజ్వార్ గ్రామానికి చెందిన ప్రణీత్‌కు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య ఆదివారం తన నివాసంలో క్రికెట్ కిట్‌ను అందజేశారు. గొప్పగా రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. డి.కృష్ణయ్య, నర్సింహ, నరేందర్, కుర్మన్న, రాఘవేంద్ర, తిరుపతి, అంజనేయులు, మారుతి పాల్గొన్నారు.